# బాలమిత్ర

జనవరి - 1996



Rs. 5




షిర్డీలోని ఒక మారుమూల ఓ ముసలి దంపతులు ఉండేవారు. వారికి నలుగురు పిల్లలు.

వారు యాయవార బ్రాహ్మణులు. యాయవారం చేసుకుంటూ వచ్చిన రోజు, దొరికిన రోజు తింటూ, లేనిరోజు ఇంట్లో పెరట్లో అల్లుకున్న బచ్చలికూర ఉడికించుకుని తింటూ కాలక్షేపం చేసేవారు.

ఆ బచ్చలికూర చెట్టే వారికి ఆధారం. అవసరంలో ఆకలిలో ఆదుకునేది వారిని అదే. అందుకని దానిని కంటికి రెప్పలా, ప్రాణానికి ప్రాణంగా ఎంతో జాగ్రత్తగా పెంచేవారు.

ఒకరోజు వారు యథాప్రకారం యాయవారం చేసుకువచ్చి, దొరికింది తిని కూర్చున్నారు. అంతలో బాబా వచ్చారు బిక్షకి. వారు ఎంతో నొచ్చుకున్నారు లేదని చెప్పలేక, ఉన్న బచ్చలి కూరే వేయలేక.

వారి సందేహం, సచ్చింతన గ్రహించిన బాబా, ''ఏమిటీ ఆలోచిస్తున్నారు. ఏమీ లేదని చెప్పలేకనా? ఏం పరవాలేదులెండి. ఆ ఉన్నదే, మీరు తింటున్నదే బచ్చలికూర వెయ్యండి'' అంటూ చొరవగా వెళ్ళి ఆకులన్నీ బరబరా దూసేయసాగారు.

ఆఖరికి వేళ్ళతోసహా పాదు పైకి పీకేసి, ''ఈ రోజుకిది చాలు'' అంటూ వెళ్ళిపోయారు నవ్వుకుంటూ.

కానీ పాపం ఆ బచ్చలిపాదే ప్రాణమనుకుంటున్న ఆ కుటుంబ సభ్యులు బాబా

జి. రామలక్ష్మి, హైద్రాబాదు

చర్యకి నొచ్చుకొని కళ్ళనీళ్ళు తెచ్చుకొని ''ఈ బాబా వచ్చి ఉన్న ఒక్క ఆధారం పోగొట్టారు. ఛీ...'' అని అనుకుని తిట్టుకుంటూ మళ్ళీ ఆ కాళీ గాడలనే పాతిపెట్టాలని గొయ్యి తవ్వ సాగారు. మళ్లీ ఈ కాడల్ని పాతిపెడితే ఎప్ప టికో చిగురుస్తుంది. అంతవరకూ యాయవా రం దొరికితే పరవాలేదు. లేకపోతే పస్తులు పడుండాలి...

కాస్త లోతుకు తవ్వగానే ఖంగు ఖంగు మంటూ ఏదో గునపానికి తగిలింది. వాళ్ళు ఆశ్చర్యపోయి మరికాస్త తవ్వగా లంకెబిందెలు కనిపించాయి.

వాళ్ళు ఆనందంగా అవి పైకి తీసి కళ్ళకద్దు కొని- ''ఆహా! ఏం మహిమ బాబా మీది. అందుకేనా పాదు అంతా తవ్విపారేసింది. అది మళ్ళీ మేము పూడ్చే వంకతో గొయ్యి తీయా లని మా భాగ్యం మాకు చేరాలని అలా చేసారా! ఎంత వింత చర్య తండ్రీ. నీ ప్రతి చర్యలో, ప్రతి మాటలో ఎంతో అర్థం, మహిమ, విశే షం ఉంటుందని తెలుసుకోలేని మూర్ఖులము సుమా మేము. నిన్ను అనవసరంగా దూషించి నందుకు క్షమించు తండ్రీ'' అని నొచ్చు కున్నారు.

ఆ తర్వాత కొంత ధనం, వస్తువులు కాను కగా బాబాకి యిచ్చి విషయం వివరించారు.

బాబా నవ్వుతూ, ''ఇది అందరికీ వర్తిం చేలా అందరి సేవకు, అన్నదానానికీ ఉపయో గిస్తాను'' అంటూ వారిని దీవించి పంపేసారు. బాబా దయామయుడు, పేదలపాలిట, కష్టాలు పడుతున్నవారి పాలిట కరుణామూర్తులు.

